## మహిళా సాధికారతపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 1: విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ యశోద అన్నారు. బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా(టీ) జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో మహిళా సాధికారత టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు వల్ల వచ్చే నష్టాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, కోటేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



డాక్టర్ సర్ఫరాజ్‌ను శాలువాతో సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 1 : ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా వచ్చిన డాక్టర్ సర్ఫరాజ్‌కు వైద్య సిబ్బంది బుధవారం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను వైద్య సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సర్ఫరాజ్ వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుభాష్, సురేశ్, శ్రీనివాస్, యశోద పాల్గొన్నారు.



నార్నూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

నార్నూర్, నవంబర్ 1 : ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు యుర్వేత రూప్‌దేవ్, నాయకుడు కనక ప్రభాకర్, బీఆర్ఎస్వీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొరల మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని మాలేపూర్, ఉమ్రి, భీంపూర్, మలంగి, మహాగావ్, ఖంపూర్, ఖైరదట్వా, సుంగాపూర్, చోర్‌గావ్, మాంజ్రి, బాబేఝరి, గుండాల, నార్నూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, బీఆర్ఎస్ యువ నాయకుడు షేక్ సలీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమూల్యమైన ఓటు వేసి..కోవలక్ష్మిని గెలిపించాలి

నార్నూర్, నవంబర్ 1 : ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని నార్నూర్ పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్ ప్రయాణికులను కోరారు. ఉట్నూర్, గాదిగూడకు వెళ్లే వాహనాలపై ఎమ్మెల్యే అభ్యర్థి పోస్టర్ అతికిస్తూ..బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థికి వేటు వేయాలని కోరారు. ఆయన వెంట ఆటో డ్రైవర్లు ఉన్నారు.



గుండాల గ్రామంలో ప్రచారం చేస్తున్న గ్రామస్తులు,నాయకులు

## మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్ ప్రభుత్వమే

నార్నూర్, నవంబర్ 1 : మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆఎస్ ప్రభుత్వమేనని

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

తాంసి, నవంబర్ 1: భీంపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కుమ్ర రమేశ్ మరో వ్యక్తితో ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. తాంసి మండలంలోని జామిడి ఎక్స్ రోడ్డు, కప్పర్ల మధ్య అదుపు తప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో రమేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఇరువురిని రిమ్స్‌కు తరలించారు. రమేష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.



ఎదులాపురం: కరపత్రాన్ని అందజేస్తున్న వైస్‌చైర్మన్ జహీర్ రంజానీ



ఆదిలాబాద్‌రూరల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టండి

- ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న
- ఇంటింటికీ విస్తృత ప్రచారం



జైనథ్ : రాంపూర్‌లో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

జైనథ్, నవంబర్ 1 : 70 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు చేసిందేమి లేదని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బుధవారం మండలంలోని భోరజ్, సిర్సన్న, గూడ, రాంపూర్, గిమ్మ, ఆకోలి, కోరట, కేదార్‌పూర్ గ్రామాల్లో రోడ్ షో, ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు వీర తిలకం దిద్ది హారతులతో స్వాగతం పలికి నీరాజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రూ.5 లక్షల ఉచిత బీమా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిందన్నారు. సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలు ప్రతి నెలా రూ.3 వేలు, అన్నపూర్ణ ద్వారా సన్నం బియ్యం, రూ.400 లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు రైతు బీమా, రైతు బంధు, దళిత బంధు, ఆరోగ్యలక్ష్మి ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పెంపుదల, రైతుబంధు ఐదేండ్లలో రూ.16 వేలు ఇలా కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామంలో వస్తారని వారిని నిలదీయాలన్నారు. మూడోసారి ముచ్చటగా సీఎం కేసీఆర్‌కు ఐదోసారి తనను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పురుషోత్తం యాదవ్, ఊశన్న, ప్రభాకర్, రమేశ్, భోజన్న, యాసం నర్సింగ్, కల్చాప్ రెడ్డి పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు శ్రీరామరక్ష అని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. బుధవారం 34వ వార్డు పరిధిలోని శాంతినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అలాల్ అజయ్, నాయకులు కొమ్ము కృష్ణ, సయ్యద్ మోసిన్, నర్సాగౌడ్, ఇబ్బు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ రూరల్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

### మరోసారి ఎమ్మెల్యేగా జోగు రామన్నను గెలిపించాలి

ఎదులాపురం, నవంబర్ 1: పట్టణంలోని 49 వార్డుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.కోట్ల నిధులతో అభివృద్ధి చేసిందని ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఖానాపూర్, అంబేద్కర్‌నగర్‌లో వార్డు ఇన్‌చార్జి బీ గంగారెడ్డితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ జోగు రామన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు సంబంధించిన కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఎజాజ్, నాయకులు పాల్గొన్నారు.

### కార్యకర్తల కొనుగోళ్లకు తెరలేపిన కాంగ్రెస్, బీజేపీ

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 1 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం తిరిగే కార్యకర్తలు లేక డబ్బులు ఆశచూపి వార్డుల్లో కొందరిని కొనుగోలు చేయడానికి పాల్పడడం సిగ్గు చేటని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న గెలుపు కోసం జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్, ఆదర్శనగర్, కోజాకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి చిలుక విలాస్, వార్డు నాయకులు రత్నా కిశోర్, మల్లేశ్, గీత, సురేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవాలు ఇచ్చి బతుకుదెరువు చూపారు

భీంపూర్, నవంబర్ 1 : పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన బింగి శ్రీకాంత్ అనే లబ్ధిదారుడు బుధవారం తన మందను అడవికి మేతకు తీసుకెళ్తు వెంట గులాబీ జెండాను పట్టుకున్నాడు. ఇదేమని అడిగితే సీఎం కేసీఆర్ సారు గొల్లకుర్మలకు పెద్దమొత్తంతో గొర్ల మందలు ఇచ్చి బతుకుదెరువు చూపారు. తాము కేసీఆర్ సార్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటామని అతను చెప్పాడు.



పిప్పల్‌కోటిలో గొర్రెల మందతో గులాబీ జెండాతో వెళ్తున్న లబ్ధిదారుడు

## కేసు దర్యాప్తు ముమ్మరం చేయాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఉట్నూర్ రూరల్, నవంబర్ 1: మండలంలోని భీంజిగూడ గ్రామంలో ఇటీవల జరిగిన బాలిక హత్య కేసు దర్యాప్తు ముమ్మరం చేయాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం డీఎస్పీ నాగేందర్‌తో కలిసి హత్య జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, సైదారావు, ప్రేమ్ కుమార్, ఎస్ఐ మనోహర్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.